**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : మార్చి 3, 2016
విజయవాడ.

## సిపిఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన కోర్టు

2003లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, కమిషన్‌కు చైర్మన్‌ను నియమించాలని, జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులు అమలు చేయాలని జరిగిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా ఇందిరాపార్కు నుండి జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించగా ఉద్యమకారులపై తీవ్రమైన లాఠీచార్జీని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం చేయించింది. ఉద్యమకారులపై 307 కేసును పోలీస్‌లు నమోదు చేసారు. ఇందులో సిపిఐఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకట్, జి రాములు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టి సాగర్, పివి శ్రీనివాస్, భూపాల్, సామాజిక ఉద్యమ నాయకులు బి గంగాధర్, మైసయ్యలు ఉన్నారు. గత 13 సంవత్సరాలుగా ఈ కేసు విచారణ కొనసాగింది. పోలీసులు అక్రమంగా నమోదు చేసిన కేసును ఈ రోజు నాంపల్లి ఆడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు-2 కొట్టివేసింది.

ఆనాటి నుండి ఈనాటి వరకు గత ప్రభుత్వాలన్నీ కూడా దళితుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలనుగాని, కమిషన్లకు చైర్మన్లనుగాని నియమించ లేదు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించినా నేటికీ ఆ చట్టానికి రూల్స్ రూపొందించలేదు. చట్టాన్ని సక్రమంగా అమలు చేయించ లేదు. ఇలాంటి అక్రమమైన కేసులు బనాయించి దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల కోసం చేస్తున్న పోరాటాలను నీరుగార్చితే సహించేది లేదని, మరిన్ని పోరాటాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేసారు.

(జె.ప్రభాకర్)
ఆఫీసు కార్యదర్శి